జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ శుక్రవారం 31 జూలై 2026 సంపుటి : 16 సంచిక : 179 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:39 । సూర్యాస్తమయం: 6:28 చంద్రోదయం: 7:47 । చంద్రాస్తమయం: 6:51 తిథి: బహుళ విదియ రా. 9:08 వరకు, తదుపరి తదియ నక్షత్రం: ధనిష్ఠ రా. 7:14 వరకు, తదుపరి శతభిషం యోగం: సౌభాగ్యం రా. 12:38 వరకు, తదుపరి శోభ కరణం: తైతిల ఉ. 8:45 వరకు, తదుపరి గరజి రా. 9:08 వరకు, తదుపరి వణిజ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఉమ్మడి జిల్లాలో జోరుగా వర్షాలు





పుడమి పులకించింది.. రైతాంగం మురిసింది.. రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తడిసి ముద్దయింది. మంగళవారం మొదలైన వాన బుధవారం రోజంతా కొనసాగింది. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లగా, చెరువుల్లోకి కొత్త నీరు వచ్చి చేరుతున్నది. ప్రధాన జలాశయాల్లోకి వరద కొనసాగుతున్నది. వానాకాలం ప్రారంభమై రెండు నెలలు సమీపిస్తున్నా ఇప్పటిదాకా పెద్దగా వర్షాలు కురియలేదు. దీంతో ఉమ్మడి జిల్లా రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సాగునీరందక వాడిపోతున్న పంటలకు తాజా వర్షాలు ఊపిరి పోశాయి. రెండ్రోజులుగా జోరుగా కురుస్తున్న వానలతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలుచోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా మెండోరాలో 11.56 సెం.మీటర్ల వర్షపాతం నమోదైంది. మోపాల్‌లో 11.24 సెం.మీ., నవీపేట్‌లో 11.20, మోస్రాలో 10.9, డిచ్‌పల్లిలో 10.6 సెం.మీటర్ల వర్షం కురిసింది. అత్యల్పంగా బాల్కొండ, జక్రాన్‌పల్లి, వర్ని, భీమ్‌గల్, నందిపేట్, కోటగిరి మండలాల్లో 50 మి.మీటర్ల కంటే తక్కువగా వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. జిల్లాలో 79.69 మి.మీ సగటు వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టుల్లోకి ఇన్‌ఫ్లో పెరుగుతుండడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు 4,051 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, నిజాంసాగర్‌కు 6,585 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. ఎస్సారెస్పీ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు(80.5 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1065.30 అడుగుల (16.405 టీఎంసీల) నీటి నిల్వ ఉన్నది. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు (17.80 టీఎంసీల)కు గాను 1391.25 అడుగులు (7.13 టీఎంసీల)కు చేరింది. కౌలాస్ ప్రాజెక్టులోకి 740 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. కల్యాణి వాగు ప్రాజెక్ట్ నిండుకుండలా మారింది. భారీగా వస్తున్న వరదతో పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరింది. 430 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో రెండు రేడియల్ గేట్ల ద్వారా 250 క్యూసెక్కులు మంజీరా నదిలోకి, 180 క్యూసెక్కులను నిజాంసాగర్ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలోకి మళ్లించారు. పోచారం ప్రాజెక్టులోకి 200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. డెడ్ స్టోరేజ్‌గా ఉన్న పోచారంలోకి రెండు రోజుల్లోనే 9.5 అడుగులు నీరు వచ్చి చేరింది. రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, వాగులు జల కళను సంతరించుకున్నాయి. బాన్సువాడ -ఎల్లారెడ్డి ప్రధాన రహదారి వద్ద చెదలవాగుకు, కొల్లూరు వాగు, అవాజ్‌పల్లి మత్తడికి భారీగా వదర నీరు రావడంతో నిండుగా ప్రవహిస్తున్నాయి. బోర్లం, తాడ్కోల్, ఇబ్రహీంపేట్ చెరువులకు భారీ వరద రావడంతో జలకళను సంతరించుకున్నాయి. కొయ్యగుట్ట శివారులో పంట పొలాలు నీట మునిగాయి. పల్వంచ మండల కేంద్రంలో ఉన్న పల్వంచ వాగు నిండుగా ప్రవహిస్తున్నది. నవీపేట మండలంలో జన్నేపల్లి వాగు, మాటు కాల్వ పొంగి పొర్లాయి

# మూడు నెలలుగా వేతనాలు బకాయి.



ఫీల్డ్ అసిస్టెంట్ల ఆవేదన

పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి --

సదాశివనగర్ ఎంపీడీవో సంతోష్ కుమార్‌కు వినతిపత్రం

# భారీ వర్షాలపై మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తం

క్షేత్రస్థాయిలో పర్యటించిన చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

దెబ్బతిన్న రహదారుల పరిశీలన

తక్షణ మరమ్మతులకు ఆదేశాలు

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు

చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు



# మంజీరా జలకళ..

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పోచారం



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. బీర్కూర్ శివారులో మంజీరా నదిపై నిర్మించిన చెక్‌డ్యామ్ పూర్తిగా నీటితో నిండిపోవడంతో గురువారం బాన్సువాడ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి చెక్‌డ్యామ్‌ను సందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంజీరా నదికి గంగమ్మ తల్లిగా భావించి పసుపు, కుంకుమ, పూలు సమర్పించి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బందులు లేకుండా పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు.

# శబ్దిపూర్ జలసిరిపై భారీ గ్రామసభ




ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యమే విజయానికి కీలకం

గ్రామ ప్రజలకు జలసిరి కార్యక్రమంపై అధికారులు సమగ్ర అవగాహన

నీటి వనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: సర్పంచ్ రేకుల పల్లి పద్మ

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 30 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని శబ్దిపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమంపైగురువారం విస్తృత స్థాయి గ్రామసభను నిర్వహించారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీరు అందించడం, నీటి వనరులను కాపాడుకోవడం, భవిష్యత్ అవసరాల కోసం నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా అవగాహన కల్పించారు.

గ్రామసభలో అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పూర్తిగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతి ఇంటికీ నాణ్యమైన, శుద్ధమైన తాగునీరు అందించడంతో పాటు గ్రామాల్లోని నీటి సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు, బోర్‌వెల్లు, ఓవర్‌హెడ్ రిజర్వాయర్లు, నీటి ట్యాంకులు, పైప్‌లైన్ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట మరమ్మతులు, ఆధునికీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రతి కుటుంబానికి నిరంతరాయంగా తాగునీరు అందించడమే జలసిరి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

**నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత**

నీరు జీవనాధారమని, భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు. ఇంటి వద్ద అవసరానికి మించి నీటిని వృథా చేయకుండా చూడాలని, చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్ల కూడా నీటి వృథా జరుగుతుందని సూచించారు.

గ్రామంలోని తాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలు, సమస్యలు గుర్తించిన వెంటనే గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. నీటి సంరక్షణలో ప్రభుత్వం ఒక్కటే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని వివరించారు.

**వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి**

వర్షపు నీటిని భూగర్భ జలాల పెంపునకు వినియోగించుకునేలా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. గ్రామంలోని చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా నీటి నిల్వలను పెంచుకోవచ్చన్నారు.

నీటి వనరుల సంరక్షణ వల్ల భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం, తాగునీటి అవసరాలకు మేలు జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు నీటి వనరులను తమ సొంత ఆస్తిగా భావించి వాటి పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**స్వచ్ఛమైన నీటితోనే ఆరోగ్యకరమైన జీవనం**

స్వచ్ఛమైన తాగునీరు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. కలుషిత నీటి వినియోగం వల్ల అనేక వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి కుటుంబం పరిశుభ్రమైన నీటిని మాత్రమే వినియోగించాలని సూచించారు.

గ్రామంలో పరిశుభ్రత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ప్రజల సహకారంతోనే గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.

**ప్రజల సహకారంతో జలసిరి విజయవంతం**

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేకుల పల్లి పద్మ మాట్లాడుతూ జలసిరి కార్యక్రమం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమమని అన్నారు. గ్రామంలో నీటి వనరుల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రతి కుటుంబం నీటిని పొదుపుగా వినియోగిస్తూ, వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామపంచాయతీ తరపున అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి లింగం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఏ ఈ ఓ పతిమ ఫీల్డ్ అసిస్టెంట్ రవి వివిధ శాఖల అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామసభ ముగింపులో జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని, నీటి సంరక్షణను ఒక ఉద్యమంగా కొనసాగించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## మూడు రోజుల వర్షాలకు నివాస గృహాలు కూలే ప్రమాదం..

ప్రాథమిక పాఠశాలలో మూడు కుటుంబాలకు ఆశ్రయం



**ఇందల్వాయి, ( ప్రజాజ్యోతి) జూలై 30:** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి తాండ గ్రామపంచాయతీ పరిధిలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మూడు నివాస గృహాలు కూలిపోయే పరిస్థితికి చేరుకున్నాయి. గోడలు పగుళ్లు రావడం, పైకప్పులు దెబ్బతినడంతో ఎప్పుడు కూలిపోతాయోననే భయాందోళనలో కుటుంబ సభ్యులు రోజులు గడుపుతున్నారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానిక అధికారులు, గ్రామ పెద్దల సహకారంతో బాధిత మూడు కుటుంబాలను తాత్కాలికంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆశ్రయం కల్పించారు. అయితే తమకు శాశ్వత నివాసం కల్పించాలని బాధిత కుటుంబాలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాయి. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యమని చెబుతున్నప్పటికీ నిజంగా ఇల్లు లేని నిరుపేదలకు గృహాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరు చేసి, వర్షాకాలంలో ఇలాంటి ప్రమాదాల నుంచి రక్షించాలని వారు కోరుతున్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించడంతో పాటు, దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామ పంచాయతీ అధికారులు కు గుంత కనిపిస్తా లేదు అంట

**డోంగ్లి జూలై 30 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ ఎదురుగా ప్రధాన రహదారికి పక్కన మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ కావడంతో మిషన్ భగీరథ అధికారులు కలెక్షన్ కోసమని 25 రోజుల క్రితం తీసిన ఈ గుంతను పూడ్చకపోవడంతో ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.రోడ్డు పై వచ్చే వాహనదారులు ఏ మాత్రం రోడ్డు దిగిన గుంతలో పడి ప్రాణాలు వదిలే ప్రమాదం ఉంది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి గుంతను పూడ్చివేసి ప్రయాణికుల, చిన్నారుల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.




## మంజీరా జలకళ.. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పోచారం

చెక్‌డ్యామ్‌తో రైతులకు శాశ్వత సాగునీటి భరోసా ౹ భూగర్భ జలాలు పెరుగుతాయని ఆశాభావం

**బీర్కూర్, జూలై 30 (ప్రజాజ్యోతి):** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో





కురుస్తున్న భారీ వర్షాలకు మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. బీర్కూర్ శివారులో మంజీరా నదిపై నిర్మించిన చెక్‌డ్యామ్ పూర్తిగా నీటితో నిండిపోవడంతో గురువారం బాన్సువాడ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి చెక్‌డ్యామ్‌ను సందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంజీరా నదికి గంగమ్మ తల్లిగా భావించి పసుపు, కుంకుమ, పూలు సమర్పించి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బందులు లేకుండా పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటి విడుదలకు ముందే వాగులు, వంకల ద్వారా భారీగా నీరు చేరి మంజీరా నది ఉప్పొంగడం ఆనందదాయకమన్నారు. శాసనసభాపతిగా ఉన్న సమయంలో ప్రారంభించిన సుమారు 1,500 మీటర్ల పొడవైన చెక్‌డ్యామ్ నిర్మాణం పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్న తరుణంలోనే జలకళ సంతరించుకోవడం సంతోషకరమన్నారు.

చెక్‌డ్యామ్‌పై సుమారు నాలుగు మీటర్ల ఎత్తు నుంచి నీరు ప్రవహిస్తుండటం రైతులకు కొత్త ఆశలు నింపుతోందన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత కూడా చెక్‌డ్యామ్‌లో సుమారు రెండు కిలోమీటర్ల మేర నీరు నిల్వ ఉండి పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు బోర్లకు జీవం పోస్తుందని తెలిపారు. ఈ చెక్‌డ్యామ్ ఫలితాలు త్వరలోనే మంజీరా పరివాహక ప్రాంత రైతులకు ప్రత్యక్షంగా కనిపిస్తాయని ఆయన పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌లో ఉప్పొంగుతున్న నీటిని చూసేందుకు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రైతులు చెక్‌డ్యామ్ నిర్మాణంతో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు శశికాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు, పార్టీ నాయకులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో తెలంగాణ జలసిరి గ్రామసభ నిర్వహణ




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** ఇందల్వాయి, జూలై 30 ఇందల్వాయి మండల కేంద్రంలోని మల్లాపూర్.గ్రామపంచాయతీ పరిధిలో దర్శనం మోహన్ ఆధ్వర్యంలో తెలంగాణ జలసిరి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, పంట కుంటలు వంటి సంక్షేమ పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకొచ్చిన జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గ్రామస్థులంతా ఏకతాటిపై నిలిచి సహకరించాలని ఆయన కోరారు. నీటి సంరక్షణతో పాటు వర్షపు నీటిని భూగర్భంలోకి చేరేలా చర్యలు తీసుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడుకోవచ్చని ఆయన వివరించారు. గ్రామసభలో పాల్గొన్న ఉప సర్పంచ్ కళావతి. పంచాయతీ సెక్రటరీ రజిని. వాడు నెంబర్ గంగాదాస్. గ్రామస్తులు మామూలు. గంగాధర్. మూడేళ్ల లింబాద్రి. తగ్గ గణేష్. సట్ల సాయిలు. పద్మ. మౌనిక. సరోజ. హరీష్. దినేష్. ప్రశాంత్. మల్కన అధికారులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హర్షిని ఆధార్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్ బాలయ్య

ఆధార్ సెంటర్లో ఎలాంటి అవకతవకలు జరిగిన ఆధార్ సెంటర్ ను రద్దు చేస్తామని బాలయ్య..






**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జులై. 30 :** ఇందల్వాయి మండలంలోని హర్షిని ఆధార్ సెంటర్ ను తహశీల్దార్ బాలయ్య ఆకస్మికంగా తనకి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ బాలయ్య మాట్లాడుతూ మొబైల్ లింక్ అప్డేట్ కు 75/- రూపాయలు, బయోమెట్రిక్ పెద్దలకు 125/- మాండేటరీ బయోమెట్రిక్ 75/- అడ్రస్ చేంజ్ నేమ్ చేంజ్ 75/- రూపాయలు, న్యూ ఎన్రోల్మెంట్ 0/- ఉచితము ఇంతకంటే డబ్బులు ఎక్కువ వసూలు చేస్తే తహశీల్దార్ ఇందల్వాయి ఫిర్యాదు చేయాలని పూర్తి వివరాలు సేకరించి లైసెన్స్ రద్దు చేస్తామని మండల ప్రజలకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ప్రవీణ్ కుమార్, జిపిఓలు ప్రమోద్, సాయన్న ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సిర్నాపల్లిలో తెలంగాణ జలసిరి గ్రామసభ నిర్వహణ





**ఇందల్వాయి, (ప్రజా జ్యోతి) జూలై 30:** ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నాపల్లి గ్రామంలో తెలంగాణ జలసిరి గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అనిత సాయికృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిత సాయికృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన పంట కుంటలు, నీటి కుంటలు, బోర్ రీఛార్జ్ వంటి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీ ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు భవిష్యత్ తరాలకు నీటి వనరులను పరిరక్షించడంలో ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్ లేదా ఇతర సమస్యలు ఉన్నట్లయితే వెంటనే గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని, ప్రభుత్వ పథకాల అమలులో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ గ్రామసభలో కిసాన్ కేక్ మండల అధ్యక్షుడు ఎల్ఐసి గంగాధర్. ఉప సర్పంచ్ సుదర్శన్. వీడీసీ ప్రెసిడెంట్ భూమేష్. సాయిలు. సురేష్. రాములు. పోశెట్టి. సాయన్న. బాగయ్య.గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలుగా వేతనాలు బకాయి.

**ఫీల్డ్ అసిస్టెంట్ల ఆవేదన**
**పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి --**
**సదాశివనగర్ ఎంపీడీవో సంతోష్ కుమార్‌కు వినతిపత్రం**

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 30 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో వీబీజీ రామ్‌జీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మూడు నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని కోరుతూ మండల ఎంపీడీవో సంతోష్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ, విధులను నిరంతరం నిర్వహిస్తున్నప్పటికీ వేతనాలు సకాలంలో అందక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. మూడు నెలలుగా వేతనాలు నిలిచిపోవడంతో అప్పులు చేసి జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. పెండింగ్ వేతనాలను అత్యవసరంగా విడుదల చేయడంతో పాటు, ఇకపై ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు జమయ్యేలా సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాలోత్ దేవి సింగ్, రఘునాథరావు, పొన్న నర్సింలు, క్యామ పుష్పాంజలి, ఎం.



నరస గౌడ్, రఘుపతి రెడ్డి తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రాణం కాపాడిన వారికి రూ.25 వేల బహుమతి

**ప్రమాద బాధితులను ఆదుకునే వారికి కేంద్రం అండ**
**రహవీర్, పీఎం రహత్ పథకాలపై కామారెడ్డి జిల్లాలో విస్తృత ప్రచారం**
**గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి తరలిస్తే ప్రోత్సాహకం**
**ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం**

**కామారెడ్డి ప్రతినిధి జూలై 30: ప్రజా జ్యోతి** రహదారి ప్రమాదాల్లో క్షణకాల ఆలస్యం కూడా ప్రాణ నష్టానికి దారి తీస్తుందని, ప్రమాద సమయంలో స్పందించి బాధితుల ప్రాణాలను కాపాడే ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవాన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని గోల్డెన్ అవర్‌లోపు ఆసుపత్రికి తరలించి ప్రాణాలను రక్షించిన సహాయకులకు రూ.25 వేల నగదు బహుమతి అందించే 'రహవీర్ (రహ వీర్' పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించేందుకు అమలు చేస్తున్న పీఎం రహత్ (పీఎం రహత్) పథకం ప్రయోజనాలను ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పథకాల అమలు పురోగతిపై అధికారులతో చర్చించారు.

**సకాలంలో స్పందిస్తే ఓ ప్రాణం నిలుస్తుంది**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రహదారి ప్రమాదం జరిగిన సమయంలో ప్రజలు భయపడకుండా వెంటనే స్పందించాలని సూచించారు. ప్రమాద బాధితుడిని సమీప ఆసుపత్రికి తరలించడం ద్వారా ఒక విలువైన ప్రాణాన్ని కాపాడవచ్చున్నారు.

"ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంట అత్యంత కీలకం. ఆ సమయంలో అందించిన వైద్య సహాయం బాధితుడి ప్రాణాలను నిలబెట్టగలదు. అందుకే ప్రజలు మానవతా దృక్పథంతో ముందుకు రావాలి" అని కలెక్టర్ పేర్కొన్నారు.



బాధితుడిని గోల్డెన్ అవర్‌లోపు ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడిన వారికి కేంద్ర ప్రభుత్వం తరపున రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందుతుందని తెలిపారు. సహాయం చేసేందుకు ముందుకు వచ్చే వ్యక్తులకు ఎలాంటి పోలీసు లేదా న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని, వారికి చట్టపరమైన రక్షణ కల్పిస్తున్నట్లు వివరించారు.

**పీఎం రహత్‌తో ప్రమాద బాధితులకు భరోసా**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహత్ రోజు రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్ హాస్పిటలేషన్ అండ్ అసుఅస్యూర్ ట్రీట్మెంట్డీ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు.

**ఈ పథకం ద్వారా:**

ప్రమాద బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స అందుతుంది.

ప్రమాదం జరిగిన తేదీ నుంచి 7 రోజుల వరకు ఉచిత వైద్య సేవలు లభిస్తాయి.

ఒక్కో బాధితుడికి గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది.

జాతీయ రహదారులకే కాకుండా రాష్ట్ర, జిల్లా, గ్రామీణ రహదారుల్లో జరిగే ప్రమాదాలకు కూడా ఈ పథకం వర్తిస్తుంది.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

**సహాయం చేసిన వారికి ప్రత్యేక గుర్తింపు**

ప్రమాద సమయంలో బాధితులకు అండగా నిలిచే వారిని ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న రహవీర్ (గుడ్ సమరితన్ రివార్డ్ స్కీం ) పథకం ద్వారా సహాయకులకు గౌరవంతో పాటు నగదు ప్రోత్సాహకం అందుతుంది.

ఈ పథకం ముఖ్యాంశాలు:

ప్రమాద బాధితుడికి వెంటనే సహాయం చేసి ఆసుపత్రికి తరలించిన వారికి రూ.25 వేల బహుమతి.

సహాయం చేసిన వ్యక్తిని అనవసరమైన విచారణలు, కోర్టు వ్యవహారాల్లో ఇబ్బంది పెట్టకుండా రక్షణ.

సహాయకుల వ్యక్తిగత హక్కులకు చట్టపరమైన భద్రత.

ఒక వ్యక్తి సంవత్సరంలో గరిష్టంగా ఐదు సార్లు వరకు ఈ బహుమతిని పొందే అవకాశం.

**ప్రజల్లో అవగాహన పెంచాలి**

రహదారి ప్రమాదాల సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించేలా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ప్రజలు ఈ పథకాల వివరాలను తెలుసుకుని అవసరమైన సమయంలో వినియోగించుకోవాలని సూచించారు. ప్రమాద బాధితుడికి సహాయం చేయడం ద్వారా ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వారిగా నిలవవచ్చని అధికారులు తెలిపారు.

అప్రిసియేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా రవాణా అధికారి టి. సంతోష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) వేంకటేశం తదితర అధికారులు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గించేందుకు రవాణా, పోలీసు, వైద్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# మానవ అక్రమ రవాణాపై యువత అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న**
**మిషన్ శక్తి పథకం కింద ఆర్‌కే డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం**

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 30: ప్రజా జ్యోతి** మానవ అక్రమ రవాణా సమాజానికి పెను సవాలుగా మారుతోందని, దీనిపై యువత పూర్తి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న అన్నారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో యువత పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు.

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖి కేంద్రం సంయుక్తంగా మిషన్ శక్తి పథకం కింద గురువారం కామారెడ్డి పట్టణంలోని ఆర్‌కే డిగ్రీ కళాశాలలో మానవ అక్రమ రవాణా అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఐ. ప్రసన్న మాట్లాడుతూ, అమాయకులను మోసపూరిత మార్గాల్లో ఆకర్షించి అక్రమ రవాణాకు పాల్పడుతున్న సంఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. మానవ అక్రమ రవాణా ఎలా జరుగుతుంది, దానికి కారణమయ్యే పరిస్థితులు ఏమిటి, యువత ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

అలాగే మాదకద్రవ్యాల వినియోగం, సెల్‌ఫోన్ వ్యసనం వల్ల కలిగే అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత తమ జీవితానికి స్పష్టమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు.




ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ తరఫున పాల్గొన్న న్యాయవాది కె. సిద్ధిరాములు విద్యార్థులకు న్యాయపరమైన హక్కులు, రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు, మహిళలు మరియు పిల్లల రక్షణకు సంబంధించిన వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.

అనంతరం కళాజాత బృందం తమ పాటలు, ప్రదర్శనల ద్వారా మానవ అక్రమ రవాణా నిర్మూలన, మాదకద్రవ్యాల నివారణ, మహిళల భద్రత వంటి అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం కలిగించింది.

కార్యక్రమంలో ఆర్‌కే డిగ్రీ కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్, అమృత దత్తహరి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డోంగ్లీ కుర్ల రోడ్డుపై రాచన్న మందిర్ ముందుగా నీటమునిగిన పంట పొలాలు

**బ్రిడ్జి నిర్మాణం చేయాలని రైతుల డిమాండ్**



**డోంగ్లి జూలై 30 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలంలోని కుర్లా గ్రామ సమీపంలోని రాచన్న ఆలయానికి ముందున్న ప్రధాన రహదారిపై వరద నీరు భారీగా ప్రవహిస్తుండటంతో తీవ్ర రాకపోకల విఘాతం ఏర్పడింది. పై నుంచి ముంచెత్తుతున్న నీటి ప్రవాహంతో చుట్టుపక్కల పంట పొలాలన్నీ సంపూర్ణంగా నీట మునిగిపోయాయి. రహదారి పై నుంచి ప్రవహిస్తున్న వరద కారణంగా నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు, స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ వెంటనే ఓ వంతెన (బ్రిడ్జి) నిర్మిస్తే రాకపోకల సమస్య తీరడమే కాకుండా, పంట పొలాలు నీట మునగకుండా కాపాడుకోవచ్చని స్థానిక రైతులు ప్రవీణ్ మేంగే, విట్టల్ మరియు ఇతర రైతులు కోరుతున్నారు. ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి, ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి తమ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కామారెడ్డిలో తెలంగాణ రక్షణ సేనలో చేరికల జోరు

**అడ్లూర్ మాజీ సర్పంచ్ పెరుమాండ్ల రాములకు పార్టీ కండువా కప్పిన కల్వకుంట్ల కవిత**
**గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేస్తాం: నంగునూరి రవీందర్ గుప్త**



**కామారెడ్డి, ప్రతినిధి జులై 30 రాజా జ్యోతి** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పెరుమాండ్ల రాములు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు, పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి నంగునూరి రవీందర్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా రవీందర్ గుప్త మాట్లాడుతూ, కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రముఖులు పార్టీలో చేరనున్నారని, గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పనిచేస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి వేణుమాధవ్ పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులంలో పోచారం ఆకస్మిక తనిఖీ






**బీర్కూర్, జూలై 30 (ప్రజాజ్యోతి):** బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి బీర్కూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రూ.30 లక్షలతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను పరిశీలించి నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందించాలని, స్టోర్‌రూమ్‌లో నిత్యావసర సరుకులు తాజాగా ఉండేలా చూసుకోవాలని, పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-- తాసిల్దార్ ఉమలత**



**రామారెడ్డి జూలై 30 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలందరు అప్రమత్తంగా ఉండి అవసరమైన భద్రతా చర్యలు పాటించాలి. వాగులు, వంకలు, చెరువులు, కాలువలు పొంగి ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించరాదు. అత్యవసర పరిస్థితులు మినహా అనవసర ప్రయాణాలను నివారించాలి.వర్షాల కారణంగా రహదారులు దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలి.చెరువులు,వాగులు,కాలువలు, జలాశయాలు ప్రమాదకరంగా ఉన్నప్పుడు మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేట కోసం నీటిలోకి వెల్లకూడదు.శిధిలావస్థలో ఉన్న భవనాలు,విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు మరియు పెద్ద చెట్ల సమీపంలో నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తల్లిదండ్రులు చిన్నారులను వరద నీటి ప్రవాహాలు,చెరువులు మరియు కాలువల వద్దకు వెళ్లకుండా పర్యవేక్షించాలి.భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా ప్రాణనష్టం, ఆస్తి నష్టం, రహదారులు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినట్లయితే వెంటనే సంబంధిత గ్రామ అధికారులు లేదా మండల రెవెన్యూ కార్యాలయానికి సమాచారం అందించాలి. మండలంలోని అన్ని శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహాయ చర్యలు అందించాలని ఆదేశించడం జరిగింది. ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని తెలిపారు.

# కిష్టాపూర్‌లో వర్ష బీభత్సం..

**కూలిన ఇళ్లను పరిశీలించిన ప్రజాప్రతినిధులు**

**బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని అధికారులకు విజ్ఞప్తి**





**బీర్కూర్, జూలై 30 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మూడు కుటుంబాల నివాస గృహాలు కూలిపోయాయి. కొట్టె సత్యవ్వ, వడ్ల శ్రీనివాస్, వడ్ల హన్మాండ్లు నివాసాలు పూర్తిగా దెబ్బతినడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇళ్లలోని గృహోపకరణాలు, ధాన్యం, నిత్యావసర వస్తువులు కూడా వర్షపు నీటిలో తడిసి నష్టపోయినట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఉప సర్పంచ్ అట్కారి కృష్ణ, మాజీ సర్పంచ్ పుల్లేని బాబురావు, వార్డు సభ్యురాలు అరుణ రాజు, బొంబాయి రాము, కానూరి హన్మాండ్లు తదితర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఘటనాస్థలికి చేరుకుని కూలిన ఇళ్లను పరిశీలించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి తక్షణ ఆర్థిక సాయం, అవసరమైన గృహోపకరణాలు అందించేలా అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు వెంటనే నష్టం అంచనా వేసి బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం మంజూరు చేయాలని కోరారు. గ్రామస్థులు కూడా స్పందిస్తూ, నిరంతర వర్షాల కారణంగా బలహీనంగా ఉన్న పాత ఇళ్లకు ప్రమాదం పొంచి ఉందని, అధికారులు గ్రామంలో సర్వే నిర్వహించి ప్రమాదకర గృహాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం బాధిత కుటుంబాలు బంధువుల ఇళ్లలో ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు.

# కొత్త రహదారికే బీటలు..

**డి-765 పనుల నాణ్యతపై అనుమానాలు!**



మెదక్--రుద్రూర్ జాతీయ రహదారి డి-765 విస్తరణలో భాగంగా మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గేట్ సమీపంలోని సింగీతం వాగుపై నిర్మించిన వంతెనపై కొత్తగా వేసిన రహదారి పగుళ్లు ఏర్పడి స్వల్పంగా కుంగిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలతో ఈ పరిస్థితి మరింత స్పష్టంగా కనిపిస్తోంది. రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి అత్యవసర మరమ్మతులు చేపట్టడంతో పాటు నాసిరకం పనులు చేసిన గుత్తేదారుపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా జ్యోతి ఎఫెక్ట్

# ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు చర్యలు

**బిబి మండల అధికారుల హామీ**




ప్రజాజ్యోతి ఎఫెక్ట్

**బిచ్కుంద జూలై 30 (ప్రజా జ్యోతి)** మద్నూర్ మండలం తడి హిప్పర్గా గ్రామంలోని గీతాబాయి - గంగారం "ఇల్లు శిథిలావస్థకు భయం ఆందోళన" శీర్షికతో గురువారం ప్రజా జ్యోతిలో వచ్చిన కథనానికి మండల స్థాయి అధికారులు స్పందించారు. గురువారం ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, హౌసింగ్ ఏఈతో కలిసి బాధిత కుటుంబం ఇంటిని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇల్లు మంజూరు అయ్యేలా వెంటనే చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. గ్రామపంచాయతీ సెక్రెటరీ జ్యోతి జాదవ్ ఉన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**--టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సాయ గౌడ్**



**సదాశివనగర్, జూలై 30 (ప్రజాజ్యోతి)** మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి, ఈ నేపథ్యంలో సదాశివనగర్ మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అంటూ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కలలి సాయ గౌడ్. కోరారు. వాతావరణ శాఖ మరికొన్ని రోజులు వర్షాలు కొనసాగుతాయని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో,ప్రజల భద్రత దృష్ట్యా ఈ విజ్ఞప్తి చేశారు మండల ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు,అనవసర ప్రయాణాలు చేయకుండా,ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని తెలిపారు

# క్యాసంపల్లి చెరువు కట్టకు భరోసా

**భారీ వర్షాల నేపథ్యంలో చెరువు కట్టను పరిశీలించిన సర్పంచ్, అధికారులు**

**ప్రజల రక్షణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని వెల్లడి**

**కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో చెరువు కట్ట పరిశీలన**

**కామారెడ్డి ప్రతినిధి జులై 30 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని చెరువు కట్టను గురువారం గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, జీపీ ఓ బలరాం తదితరులు కలిసి సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత కొన్ని రోజుల క్రితం చెరువు కట్టకు సంబంధించిన పనులు చేపట్టిన నేపథ్యంలో, ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కట్ట పరిస్థితిని పరిశీలించేందుకు ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా చెరువు కట్ట పటిష్టత, వర్షపు నీటి ప్రవాహం, చెరువులో నీటి నిల్వ స్థాయి, కట్టకు ఎక్కడైనా నష్టం వాటిల్లిందా అనే అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ అడపా శ్యామ్ తెలిపారు. చెరువు కట్ట విషయంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని, అవసరమైన చోట వెంటనే మరమ్మతు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. వర్షాకాలంలో గ్రామంలోని నీటి వనరులు, చెరువులు, కుంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ మాట్లాడుతూ భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువు పరిసర ప్రాంతాల్లోకి అవసరం లేకుండా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బంది చెరువు కట్ట పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటారని తెలిపారు. జీపీ ఓ బలరాం మాట్లాడుతూ వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామంలోని ప్రజల రక్షణ, ఆస్తుల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. చెరువు కట్టను స్వయంగా పరిశీలించి పరిస్థితులను తెలుసుకోవడం పట్ల గ్రామ ప్రజలు సర్పంచ్, అధికారులను అభినందించారు. వర్షాకాలంలో గ్రామానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# మూడు నెలలుగా అందని వేతనాలు

**--పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి ఫీల్డ్ అసిస్టెంట్ల ఆవేదన**

**--ఎంపీడీవో సంతోష్ కుమార్ కు వినతిపత్రం అందజేత**



**సదాశివనగర్, జూలై 30 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలో వీ బీ జీ రామ్‌జీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మూడు నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని కోరుతూ మండల ఎంపీడీవో సంతోష్ కుమార్. కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షులు మాలోత్ దేవి సింగ్ మాట్లాడుతూ, విధులను నిరంతరం నిర్వహిస్తున్నప్పటి కీ వేతనాలు సకాలంలో అందక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. మూడు నెలలుగా వేతనాలు నిలిచిపోవడంతో అప్పులు చేసి జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయడంతో పాటు, ఇకపై ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు జమయ్యేలా సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు రఘునాథరావు, పొన్న నర్సింలు, క్యామ పుష్పాంజలి, ఎం. నరస గౌడ్, రఘుపతి రెడ్డి తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మద్నూర్ సరిహద్దు ఆప్కార్ చెక్‌పోస్ట్‌లో అక్రమ వసూళ్ల దందా..?

**ప్రతి లారీ నుంచి రూ.200 వసూలు చేస్తున్నారంటూ డ్రైవర్ల ఆరోపణలు**





**జుక్కల్ ఆర్సి ప్రజాజ్యోతి జూలై 30** మద్నూర్ మండల సమీపంలోని రాష్ట్ర సరిహద్దు ఆప్కార్ చెక్‌పోస్ట్ వద్ద అక్రమ వసూళ్లు జరుగుతున్నాయంటూ లారీ డ్రైవర్లు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న కొందరు ఆప్కార్ సిబ్బందితో పాటు కొందరు ప్రైవేట్ వ్యక్తులు కూడా ఈ వసూళ్లలో పాల్గొంటున్నారని వారు పేర్కొంటున్నారు. డ్రైవర్ల ఆరోపణల ప్రకారం, చెక్‌పోస్ట్ గుండా వెళ్లే ప్రతి లారీ నుంచి రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారని, డబ్బులు చెల్లించని వాహనాలను అనవసరంగా నిలిపివేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. దీంతో గురువారం రోజూ ఈ మార్గంలో ప్రయాణించే వందలాది లారీ డ్రైవర్లపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలపై జిల్లా, ఆప్కార్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని డ్రైవర్లు కోరుతున్నారు. చెక్‌పోస్ట్‌లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి వాస్తవాలను వెలికితీసి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఆప్కార్ శాఖ అధికారులు స్పందించి పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**--ఎస్సై పుష్పరాజ్**




**సదాశివనగర్, జూలై 30 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పుష్పరాజ్. కోరారు. ఎస్సై మాట్లాడుతూ నిరంతర వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్న పరిస్థితులు ఉన్నందున ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి ఒక్కరూ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. వర్షాల సమయంలో ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పాతవి, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లరాదని, అలాంటి ప్రాంతాలను గమనించిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, చెరువులు, కాలువలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల మినహా ప్రజలు ఇళ్లలోనే ఉండటం మంచిదని, చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల గట్లు, వాగుల పరిసర ప్రాంతాలు, వరద నీరు ప్రవహిస్తున్న చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని కోరారు. వర్షాల కారణంగా ఎవరైనా నదులు, వాగులు లేదా ఇతర ప్రాంతాల్లో చిక్కుకున్నా, ప్రమాదంలో ఉన్నట్లు గుర్తించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా 100 కి సమాచారం అందించాలని తెలిపారు. మండల ప్రజలందరూ అప్రమత్తంగా వ్యవహరిస్తూ జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, రెవెన్యూ అధికారులు జారీ చేసే సూచనలను పాటించాలని ఎస్సై పుష్పరాజ్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# అధిక వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిశీలన

**--ప్రజల భద్రత మా లక్ష్యం**

**--సర్పంచ్ టేక్రియాల లావణ్య - రమేష్**





**సదాశివనగర్. జూలై 30 (ప్రజాజ్యోతి)** గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లింగంపల్లి గ్రామ సర్పంచ్ టేక్రియాల లవణ్య - రమేష్. క్షేత్రస్థాయిలో గ్రామంలో ప్రతి వార్డులో వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితులను, సమస్యలను పరిశీలించారు. వర్షాల తీవ్రతకు స్థానిక ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత వర్షాల దృష్ట్యా ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా ముంపు ప్రమాదం ఉన్న శిథిల గృహాలలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మద్నూర్, డోంగ్లీ ఉమ్మడి మండలాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి జాగ్రత్త..ఎస్ ఐ మోహన్ రెడ్డి



**బిచ్కుంద జులై 30 (ప్రజా జ్యోతి )** వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న వైనం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ హెచ్చరికఉమ్మడి మద్నూర్, డోంగ్లీ మండలాల్లో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షపు నీటితో పరిధిలోని వాగులు, వంకలు ఉద్ధృతంగా పొంగిపొర్లుతుండటంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోంది.

?ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని మద్నూర్ సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) మోహన్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా పొంగిపొర్లుతున్న వాగులు, దాటడానికి ఎవరూ సాహసించవద్దని ఆయన హెచ్చరించారు. మండలాల్లో ఎలాంటి అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదకర ఘటనలు ఎదురైనా, తక్షణ సహాయం కోసం వెంటనే మద్నూర్ ఎస్ఐ మోహన్ రెడ్డి గారిని సంప్రదించాలని కోరారు.

# వరద వేళ నిర్లక్ష్యం వద్దు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై శివకుమార్



**నిజాంసాగర్ జులై 30 ప్రజాజ్యోతి** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాలలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శివకుమార్ సూచించారు.శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ నివసించవద్దని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు.వరద ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, మత్తడి ప్రాంతాలు, వంతెనలు దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు.విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ వైర్లు, నీటిలో మునిగిన విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు.వరద నీటిలో ఈత కొట్టడం, చేపల వేటకు వెళ్లడం, సెల్ఫీలు తీసుకునేందుకు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లడం ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు.చిన్నారులను వరద ప్రాంతాలకు వెళ్లనీయకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసు, రెవెన్యూ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ఉండాలని ఎస్సై శివకుమార్ విజ్ఞప్తి చేశారు.

# కన్నాపూర్ గ్రామంలో వైద్య శిబిరం

-- డా. ఎం. సురేష్



**రామారెడ్డి జూలై 30 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కన్నాపూర్ గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గొల్ల మహేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మొత్తం 43 మంది రోగులను పరీక్షించి అవసరమైన ఉచిత మందులు అందజేశారు. అలాగే 5 మంది రోగులకు రక్త పరీక్షలు నిర్వహించగా, ఒకరికి జ్వర కేసును గుర్తించి తగిన చికిత్స అందించారు.శిబిరంలో ప్రజలకు వర్షాకాలంలో వచ్చు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, అతిసార(డయేరియా) వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే ప్రతి కుటుంబం తాగునీటిని తప్పనిసరిగా మరిగించి చల్లార్చిన తరువాత మాత్రమే వినియోగించాలని, వర్షాకాలమంతా ఇదే విధానాన్ని పాటించాలని తెలిపారు. భోజనం చేసే ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు రాజు, శ్రీహరి, ఏఎన్ఎం లలిత, ఆశా కార్యకర్త, భూదేవి, గ్రామ కార్యదర్శి మరియు గ్రామ ప్రజలు పాల్గొని ఆరోగ్య శిబిరాన్ని విజయవంతం చేశారు.

# రెడ్డి పెట్ గ్రామంలో గ్రామసభ



**రామారెడ్డి జూలై 30 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామంలో గురువారం సర్పంచ్ నాగులపల్లి రాజేందర్ అధ్యక్షతన గ్రామ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జలసిరి అనే అంశం పై చర్చ జరిగింది.నీటిని వృధా చేయకుండా, వృధా కాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని,బోర్ వెల్ రీఛార్జ్ కూడా చేసుకోవచ్చని దీని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని గ్రామ సర్పంచ్ తెలిపారు. అంతే కాకుండా గ్రామంలో పందులు వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,పంట పొలాలు, తోటలు ధ్వంసం చేస్తున్నాయని,ఇల్ల ముందు గుంతలు చేస్తున్నాయి అని, పిల్లలు పందుల వలన రోగాల బారిన పడుతున్నారని గ్రామ సభ లో సర్పంచ్ దృష్టికి ప్రజలు ఈ విషయాన్ని తీసుకురావడం జరిగింది.దీనికి గాను పాలకవర్గం మరియు గ్రామస్తులు అందరూ కలిసి పందులను త్వరగా జనావాసాలకు దూరంగా తరలించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

# పూర్తికాని గంగమ్మ వాగు బ్రిడ్జి దారి మళ్లింపు

గంగమ్మ వాగు బ్రిడ్జి పనులు నత్తనడక
ఉప్పొంగుతున్న గంగమ్మ వాగు
ఇబ్బందులు పడుతున్న ప్రజలు
తిరిగి వెళ్లాలని పలు సూచనలు






**రామారెడ్డి జూలై 30 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రం నుండి కామారెడ్డి వెళ్ళు రహదారి భారీ వర్షాల కారణంగా గంగమ్మ వాగు బ్రిడ్జి పనులు నత్తనడకన సాగడం వలన రోడ్డు మార్గం దెబ్బ తినడంతో భారీకేట్లతో ముందస్తుగా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా రామారెడ్డి మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉండగా ప్రస్తుతం రోడ్డు డైవర్షన్ వలన రామారెడ్డి టు పోసానిపేట్ మీదుగా జిల్లా కేంద్రానికి మరో 10 కిలోమీటర్ల ప్రయాణం కొనసాగించడం జరుగుతుంది. ఈ యొక్క సమస్య కేవలం ఒక రామారెడ్డి మండల ప్రజలే కాకుండా చుట్టుపక్కల సుమారు వివిధ జిల్లాల నుండి కూడా ఈ యొక్క రోడ్డు మార్గం నుండి ప్రయాణిస్తుంటారు. అలాంటిది ఈ భారీ వర్షాల కారణంగా ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. వాగు పనులు మొదలు పెట్టిన నుండి ఇప్పటివరకు గత మూడు సంవత్సరాలు దగ్గర పడుతున్న కూడా పూర్తికాని వైనం. ఈ యొక్క పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, పంట పొలాలకు వెళ్లే రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ప్రయాణికులకు సైతం జిల్లా కేంద్రానికి వెళ్లడానికి చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని ఈ యొక్క బ్రిడ్జి పనులను సకాలంలో పూర్తి చేయాలని కోరుతున్నారు.

# భారీ వర్షాలపై మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తం

క్షేత్రస్థాయిలో పర్యటించిన చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్
దెబ్బతిన్న రహదారుల పరిశీలన
తక్షణ మరమ్మతులకు ఆదేశాలు
ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు
చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు





**కామారెడ్డి ప్రతినిధి జులై 30 ప్రజా జ్యోతి** గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలో నెలకొన్న పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, నీరు నిలిచిన ప్రాంతాలు, ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పర్యటనలో భాగంగా 13వ వార్డులో భారీ వర్షాలకు దెబ్బతిని కుంగిపోయిన ప్రధాన రహదారిని చైర్‌పర్సన్ పరిశీలించారు. రహదారి దెబ్బతినడంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, ఆలస్యం చేయకుండా అత్యవసర ప్రాతిపదికన మరమ్మతు పనులు ప్రారంభించాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల రాకపోకలకు ఆటంకం లేకుండా తాత్కాలిక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో పాటు శాశ్వత మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపల్ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ముంపునకు గురయ్యే ప్రాంతాలు, లోతట్టు కాలనీలు, ప్రమాదకర రహదారులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని చైర్‌పర్సన్ ఆదేశించారు. డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని, ఎక్కడైనా చెట్లు కూలినా, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులు అందుబాటులో ఉండి వెంటనే స్పందించాలని ఆమె పేర్కొన్నారు. ప్రజలు కూడా అవసరం లేకుండా వరదనీరు ప్రవహించే ప్రాంతాల్లో సంచరించవద్దని, మున్సిపల్ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

స్థానిక ప్రజలు తమ సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా, వాటిని వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. పట్టణంలో వర్షాల ప్రభావాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట్ల తక్షణ చర్యలు చేపడతామని, ప్రజల భద్రతే తమ మొదటి ప్రాధాన్యమని స్పష్టం చేశారు.

ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఇన్‌చార్జి అడిషనల్ కలెక్టర్ గిరి, ఎమ్మార్వో హిమబిందు, డీఈ హన్మంతరావు, కౌన్సిలర్లు లలిత, చిట్టిబాబు, సత్యం, భూపాతి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జల సిరి గ్రామసభ విజయవంతం

ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు
రైతులకు ఫార్మ్ పాండ్లు -- గ్రామాభివృద్ధే లక్ష్యంగా విస్తృత చర్చ



**కామారెడ్డి ప్రతినిధి జులై 30 ప్రజా జ్యోతి** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జల సిరి కార్యక్రమంలో భాగంగా ఇస్రోజివాడి గ్రామంలో గురువారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధి, జల వనరుల సంరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి, కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. గ్రామంలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామసభలో నిర్ణయించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రైతులు తమ పొలాల్లో ఫార్మ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని, వాటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి సాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో మురుగునీటి పారుదల, తాగునీటి నిర్వహణ, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేశ్ మాట్లాడుతూ, జల సిరి కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కుటుంబం వర్షపు నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, పంచాయతీ సెక్రటరీ రవీంద్రరావు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరించారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ గ్రామసభలో సర్పంచ్ చిందం మల్లేశ్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, పంచాయతీ సెక్రటరీ రవీంద్రరావు, పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆఫీసర్స్ బీ కేర్‌ఫుల్...
# అధికారులంతా అందుబాటులో ఉండాలి

**అధిక వర్షాలపై అప్రమత్తంగా ఉండండి**
**అత్యవసరమైతేనే సెలవులు పెట్టాలి**
**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు..**
**08468220069కు సమాచారం అందించాలి**
**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాలు**



**కామారెడ్డి, ప్రతినిధి జూలై 30: ప్రజా జ్యోతి** అధిక వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి శాఖ అధికారి తమ పరిధిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప అధికారులు సెలవులు పెట్టవద్దని, వర్షాల పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల పరిస్థితి, తీసుకుంటున్న రక్షణ చర్యలపై సమీక్షించారు. మండలాల వారీగా పరిస్థితులను తహసీల్దార్లు, ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు.

**ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధిక వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటకు రావద్దని సూచించారు. వరదలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రక్షణ చర్యల కోసం రోప్స్, డ్రోన్స్ వంటి పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

వర్షాల పరిస్థితులను పర్యవేక్షించేందుకు కామారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 08468220069 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

**నీటి ప్రవాహ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**

చెరువులు, కుంటలు, కల్వర్టులు, వాగుల వద్ద నీటి ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను నియంత్రించాలని ఆదేశించారు. వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించి రాకపోకలకు అంతరాయం ఏర్పడే ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని తెలిపారు.

**ప్రభుత్వ భవనాలపై నిఘా**

ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇతర ప్రభుత్వ భవనాల్లో వర్షాల వల్ల నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రూఫ్ లీకేజీలు ఉన్న భవనాల్లో వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ వసతులు కల్పించాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లలో ప్రజలు నివాసం ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.

**పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు**

అధిక వర్షాల అనంతరం అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.
గ్రామాల్లో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామ కార్యదర్శులు, ఎంపీవోలు సమన్వయంతో పనిచేసి పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు.

**వైద్య సేవలు అందుబాటులో ఉంచాలి**

ప్రజారోగ్య పరిరక్షణకు వైద్యాధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. పాము కాటు, అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు, వైద్య సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వర్షాల సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితులను వెంటనే గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

**అధికారులతో సమన్వయ సమావేశం**

ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్‌వై గిరి, జిల్లా పరిషత్ సీఈవో చందర్, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## జల సిరి గ్రామసభ విజయవంతం

**ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు**
**రైతులకు ఫార్మ్ పాండ్లు -- గ్రామాభివృద్ధే లక్ష్యంగా విస్తృత చర్చ**
**సర్పంచ్ భీమయ్యల లక్ష్మి రాజు**




**కామారెడ్డి ప్రతినిధి జులై 30 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జల సిరి కార్యక్రమంలో భాగంగా చిన్న మల్లారెడ్డి గ్రామంలో గురువారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధి, జల వనరుల సంరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి, కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. గ్రామంలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామసభలో నిర్ణయించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రైతులు తమ పొలాల్లో ఫార్మ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని, వాటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి సాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో మురుగునీటి పారుదల, తాగునీటి నిర్వహణ, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భీమయ్యల లక్ష్మి రాజు మాట్లాడుతూ, జల సిరి కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కుటుంబం వర్షపు నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రటరీ రాజేందర్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరించారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ గ్రామసభలో సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రటరీ రాజేందర్ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగయ్య పల్లి గ్రామంలో జల సిరి గ్రామసభ విజయవంతం

**సర్పంచ్ రాజయ్య ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు**
**రైతులకు ఫార్మ్ పాండ్లు -- గ్రామాభివృద్ధే లక్ష్యంగా విస్తృత చర్చ**




**కామారెడ్డి ప్రతినిధి జులై 30 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జల సిరి కార్యక్రమంలో భాగంగా లింగయ్య పల్లి గ్రామంలో గురువారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధి, జల వనరుల సంరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి, కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. గ్రామంలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామసభలో నిర్ణయించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రైతులు తమ పొలాల్లో ఫార్మ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని, వాటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి సాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో మురుగునీటి పారుదల, తాగునీటి నిర్వహణ, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ, జల సిరి కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కుటుంబం వర్షపు నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రటరీ నవనీత మాట్లాడుతూ గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరించారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ గ్రామసభలో సర్పంచ్ రాజయ్య, ఉపసర్పంచ్ తోట శిరీష పంచాయతీ సెక్రటరీ నవనీత పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 21 ఏళ్ల లిమిట్ పై పెరుగుతున్న మద్దతు

**హైదరాబాద్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో వయోపరిమితి అంశం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసేందుకు ప్రస్తుతమున్న కనీస వయోపరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో కొత్త సంచలనాన్ని రేపింది. ఈ అంశంపై తెలంగాణ అసెంబ్లీలో త్వరలోనే ఒక అధికారిక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని ఆయన స్పష్టం చేశారు. నేటి యువతలో ఆలోచనా పరిపక్వత పెరిగిందని, దేశ జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న యువత చట్టసభల్లో తమ వాయిస్‌ను బలంగా వినిపించాల్సిన అవసరం ఉందన్నది రేవంత్ రెడ్డి ప్రధాన వాదన. ఈ ప్రతిపాదనకు పార్టీల సరిహద్దులు దాటి మద్దతు లభించడం విశేషం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, రేవంత్ రెడ్డి ఆలోచనను బహిరంగంగా ఆహ్వానించారు. సోషల్ మీడియా వేదికగా తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉన్న ప్రతి యువకుడికీ రాజ్యాంగం, సమాజంలో మార్పులు, ప్రజాస్వామ్యం, ఎన్నికల వ్యవస్థపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే చైతన్యం ఉన్న 21 ఏళ్ల యువతకు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో ఇప్పటికే పలు అభివృద్ధి చెందిన దేశాలు 21 ఏళ్లకే పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తున్న విషయాన్ని కూడా నేతలు గుర్తుచేస్తున్నారు.ప్రస్తుతం ఈ వ్యవహారం కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా జాతీయ రాజకీయాల్లోనూ వేడి పుట్టిస్తోంది. కేంద్రంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రతిపాదనకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. రాహుల్ గాంధీ నాయకత్వంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో భాగంగా, త్వరలోనే 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా దీనిపై చర్చించి ఒక ఉమ్మడి నిర్ణయానికి వచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన మనం, రాజ్యాంగపరంగా 21 ఏళ్లకు చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదనే ప్రశ్నకు ఇప్పుడు బలం చేకూరుతోంది. అయితే, కేవలం డిజిటల్ చైతన్యం సరిపోతుందా లేదా రాజకీయ పరిణతి అనుభవంతోనే వస్తుందా అనే కోణంలో రాజ్యాంగ నిపుణులు, పార్లమెంటేరియన్లు ఈ అంశాన్ని ఎంతవరకు సీరియస్‌గా తీసుకుంటారో వేచి చూడాలి. ఏది ఏమైనా, 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు వయోపరిమితిని తగ్గించాలనే ఈ డిమాండ్ రాబోయే రోజుల్లో భారత రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## మెట్రోపై అప్ డేట్...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్టు కేంద్ర కేబినెట్ అనుమతుల కోసం సిద్ధమవుతుండగా.. రెండు నెలల్లోగా తొలిదశ స్వాధీన ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎఖీఈఅ రుణం నిలిచిపోవడంతో, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ వంటి ప్రత్యామ్నాయ బ్యాంకింగ్ సంస్థల ద్వారా రూ.13,527 కోట్ల రుణ సమీకరణకు హెచ్‌ఎంఆర్ కసరత్తు చేపట్టింది. నిర్ణయించిన గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయడంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. కాగా, కొత్తగా రాష్ట్ర ప్రభుత్వ పలు మార్గాల్లో మెట్రోను ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ అనుమతుల ప్రక్రియ వేగవంతమైంది. రానున్న రెండు నెలల్లో ఈ అంశాన్ని కేంద్ర క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి స్పష్టం చేసింది. అయితే, అప్పటిలోగా మెట్రో తొలిదశ స్వాధీన ప్రక్రియను పూర్తి చేయాలని తేల్చిచెప్పింది. ఢిల్లీలో గత వారం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ ఎండీ సమావేశమయ్యారు. తొలిదశ స్వాధీనంలో జాప్యం, రెండోదశ అనుమతుల్లో ఆలస్యం వల్ల ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను రాష్ట్ర అధికారులు ఈ భేటీలో వివరించారు. తొలిదశతో రెండోదశను ముడిపెట్టవద్దని కోరినప్పటికీ, రెండు దశల అనుసంధానానికి స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు లిఖితపూర్వకంగా తెలిపారు. తొలిదశ స్వాధీన ప్రక్రియ మే నెలాఖరు నాటికే ముగియాల్సి ఉన్నప్పటికీ, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందవలసిన రూ.13,527 కోట్ల రుణ మంజూరు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో జాప్యం జరుగుతోందని అధికారులు తెలిపారు. కేంద్రం నుంచి ఎన్వోసీ రాకపోవడంతో ఈ నిధులు విడుదల కాలేదన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ఢిల్లీ పర్యటనలు, కేంద్ర మంత్రులతో చర్చల అనంతరం తొలిదశ విలువ నిర్ధారణకు, నూతన రుణాల సేకరణకు ఎస్‌బీఐ క్యాప్స్‌ను కన్సల్టెంట్‌గా నియమించాలని నిర్ణయించారు. అయితే, ఆ తర్వాత నెలన్నర రోజులుగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అధికారులు కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. రెండు నెలల్లోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలంటే నూతన రుణ సమీకరణ కీలకం కానుంది. ఎఖీఈఅ తప్పుకున్నట్లు కేంద్రం సంకేతాలు ఇవ్వడంతో జైకా తరహాలోనే 3.5 శాతం వడ్డీ రేటుకు కొత్తగా ాఃఎ, ఎఅఎఅఎ వంటి ప్రముఖ బ్యాంకింగ్ సంస్థల ద్వారా రుణం సమకూర్చుకునే మార్గాలపై హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ కసరత్తు ప్రారంభించింది. రుణమిచ్చే సంస్థల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఏజెన్సీని నియమించే ఆలోచనలో ఉంది.

## నవోదయలో చేరే చివరి ఛాన్స్.. నేడే దరఖాస్తులకు ఆఖరి గడువు!





**నిజాంసాగర్ జులై 30 (ప్రజాజ్యోతి)** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2027--28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణకు నేడే చివరి రోజు అని ప్రిన్సిపల్ సీతారాంబాబు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవోదయ విద్యాలయాల్లో నాణ్యమైన ఉచిత విద్యతో పాటు వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. గడువు ముగిసిన తర్వాత ఎలాంటి దరఖాస్తులు స్వీకరించబోమని స్పష్టం చేస్తూ, చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ఖుజశీఖుఖు.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో వెంటనే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## వరుదు కల్యాణికి మొండి చేయేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ స్థానం ఖాళీ కావడం, దాని చుట్టూ ఇప్పుడు వైసీపీ అంతర్గత రాజకీయాల్లో నడుస్తున్న డ్రామాలు చూస్తుంటే సామాన్య కార్యకర్తలకు ఇదేం మాస్టర్ ప్లాన్ సామీ అని తలపట్టుకోవడం తప్ప మరో మార్గం కనిపించడం లేదు. మండలి వైస్ చైర్‌పర్సన్ జకియా ఖానమ్ పదవీకాలం ముగిసిపోయింది. ప్రస్తుతం మండలిలో వైసీపీకి ఇంకా సంఖ్యాబలం ఉంది కాబట్టి, ఆ ఉపసభాపతి పీఠం ఆ పార్టీకే దక్కనుంది. సరిగ్గా ఇక్కడే జగన్ మోహన్ రెడ్డి మార్క్ అన్ ప్రిడిక్టబుల్ వ్యూహం మళ్లీ రచ్చకెక్కింది. సాధారణ పొలిటికల్ లాజిక్ ప్రకారం ఆలోచిస్తే.. ప్రస్తుతం పార్టీ ఘోర పరాజయం తర్వాత కోలుకోవడానికి కూటమికి బదులిచ్చే సామాజిక సమీకరణాలు వాడాలి. పోయిన స్థానం ముస్లిం మైనారిటీది కాబట్టి మళ్లీ అదే వర్గానికి ఇస్తే ఆ సామాజిక వర్గానికి మంచి సంకేతం వెళ్తుంది. లేదా, కూటమిని డిఫెండ్ చేయడానికి కాపులకో, లేదంటే గట్టిగా వాయిస్ వినిపించే బిసి వర్గానికి చెందిన వరుదు కల్యాణి లాంటి నాయకురాలికో ఆ అవకాశం ఇవ్వాలి. పొద్దున లేస్తే మైకుల ముందు నిలబడి, కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ పార్టీ జెండా మోస్తున్న వరుదు కల్యాణి లాంటి వారికి ఇస్తే క్యాడర్‌లో కూడా ఒక రకమైన జోష్ వస్తుంది. లేదంటే తమ పక్కా ఓటు బ్యాంక్ అయిన దళితులకో, రెడ్డి సామాజిక వర్గానికో ఇచ్చి సంతృప్తి పరచవచ్చు. కానీ, వైఎస్ జగన్ ఆలోచనలు వేరే స్థాయిలో ఉంటాయి కదా! రాజకీయంలో లాజిక్కులు వెతికేవారికి ఆయన ఎప్పుడూ షాక్‌లే ఇస్తారు. ఏ రాజకీయ లెక్కలకూ అందకుండా, ఈ కీలక పదవిని కమ్మ సామాజిక వర్గానికి చెందిన మాధవరావుకు అప్పగించాలని డిసైడ్ అయ్యారట. టీవీ డిబేట్లలోనో, బయటో పార్టీ కోసం గట్టిగా మాట్లాడలేని, రేపు పొద్దున పార్టీలో ఉంటారో లేదో కూడా గ్యారంటీ లేని నేతకు ఈ చాన్స్ ఇవ్వడం చూసి వైసీపీ సొంత నేతలే జుట్టు పీక్కుంటున్నారు. మాట్లాడేవారికి పదవులు ఉండవు.. పదవులు వచ్చేవారు మాట్లాడరు అనే కొత్త సూత్రాన్ని జగన్ ఇక్కడ అమలు చేస్తున్నారని పార్టీ వర్గాల్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మైకుల ముందు నిలబడి గొంతు చించుకునే వరుదు కల్యాణి లాంటి నేతలకు కేవలం ప్రెస్ మీట్లకే పరిమితం చేసి, ఏమాత్రం సౌండ్ చేయని నేతలకు పీఠాలు అప్పగించే ఈ జగన్ మార్క్ సర్‌ప్రైజ్ రాజకీయం చూసి ప్రత్యర్థులు నవ్వుకుంటుంటే, సొంత కార్యకర్తలు మాత్రం ఏందో ఈ ఆపరేషన్.. మనకెందుకీ సిట్యుయేషన్ అని నిట్టూరుస్తున్నారు. ప్రజాక్షేత్రంలో ఎలాగూ షాక్‌లు తింటున్నాం, కనీసం పదవుల పంపిణీలోనైనా కాస్త బుర్ర ఉపయోగిస్తే బాగుండు అని వైసీపీ శ్రేణులు ఆవేదన చెందుతున్నా.. జగన్ రూటే వేరు అని మరోసారి నిరూపితమైంది. ఈ మొత్తం వ్యవహారంలో వరుదు కల్యాణికి ఎందుకు ఇవ్వడం లేదంటే.. ఆమె ఇప్పటికే బాగా మాట్లాడుతూ పేరు తెచ్చుకున్నారు. ఈ పదవి ఇస్తే ఇంకా ఫోకస్ అవుతారు. జగన్మోహన్ రెడ్డికి అది ఇష్టం ఉండదు.

## భారీ వర్షాల నేపథ్యంలో డోంగ్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తహసిల్దార్ రంజిత్ కుమార్ విజ్ఞప్తి**



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జూలై 30** మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి,ఈ నేపథ్యంలో డోంగ్లి మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ రంజిత్ కుమార్ గారు కోరారు,వాతావరణ శాఖ మరికొన్ని రోజులు వర్షాలు కొనసాగుతాయని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో,ప్రజల భద్రత దృష్ట్యా ఈ విజ్ఞప్తి చేశారు,లోతట్టు ప్రాంతాలు, వాగుల వద్ద నివసించే ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు,అనవసర ప్రయాణాలు చేయకుండా,ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని తెలిపారు,మండల యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని,ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉన్నామని తహసిల్దార్ రంజిత్ కుమార్ పేర్కొన్నారు,ప్రజలెవరూ భయాందోళనకు గురికావద్దని, అదే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ప్రభుత్వం,అధికారులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు.

# బిజినెస్

## బీమా రంగంలోకి పతంజలి




**న్యూఢిల్లీ, జూలై 30:** బాబా రామ్‌దేవ్‌నకు చెందిన ఎఫ్ఎంసీజీ సంస్థ పతంజలి ఆయుర్వేద గ్రూపు తాజాగా బీమా రంగంలోకి అడుగుపెట్టడానికి సిద్ధమైంది. ప్రస్తుతం ఎఫ్ఎంసీజీ, ఆయుర్వేద ఉత్పత్తులను విక్రయిస్తున్న సంస్థ..జనరల్ ఇన్సూరెన్స్ విభాగంలోకి అడుగుపెట్టడానికి మార్గం సుగమమైంది. ఇందుకు సంబంధించి మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలో మెజారిటీ వాటా కొనుగోలు ప్రతిపాదనకు బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం పతంజలి ఆయుర్వేదకు మాగ్మా ఇన్సూరెన్స్‌లో 73.56 శాతం వాటా దక్కనుండగా, డీఎస్ గ్రూపునకు 24.5 శాతం వాటా దక్కనున్నది. వచ్చే మూడు నెలల్లో పూర్తికానున్న ఈ ఒప్పందం విలువ రూ.4,500 కోట్ల స్థాయిలో ఉన్నట్టు అంచనా. ప్రస్తుతం మాగ్మా ఇన్సూరెన్స్ కంపెనీ మోటార్, హెల్త్, ప్రాపర్టీ, కమర్షియల్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులను విక్రయిస్తున్నది.

## బీహెచ్‌ఈఎల్‌కు రూ 2,500 కోట్ల ఆర్డర్

**రామచంద్రాపురం, జూలై 30:** విద్యుత్ పరికరాల తయారీలో అగ్రగామి సంస్థయైన భెల్ మరో భారీ ఆర్డర్‌ను చేజిక్కించుకున్నది. నైజీరియా నుంచి ఎనిమిది గ్యాస్ టర్బైన్ జనరేటర్ల ప్రతిష్ఠాత్మక ఆర్డర్ లభించిందని, దీని విలువ రూ.2,500 కోట్ల స్థాయిలో ఉంటుందని కంపెనీ ఈడీ శ్రీనివాసరావు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో తీవ్రమైన పోటీ మధ్య ఈ ఆర్డర్ దక్కించుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు. ఈ ఆర్డర్‌లో భాగంగా ఎనిమిది గ్యాస్ టర్బైన్ జనరేటర్ రూపకల్పన, తయారీ, సరఫరాతోపాటు ప్రాజెక్టు కార్యకలాపాలు నిర్వహించాల్సివుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ జనరేటర్ పరికరాలను హైదరాబాద్‌తోపాటు బెంగళూరులో ఉన్న ప్లాంట్లో తయారు చేస్తున్నట్టు చెప్పారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్..
# సెన్సెక్స్ 273 పాయింట్లు లాభం

భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండో రోజూ మార్కెట్ లాభాల్లో ముగియడం విశేషం. బీఎస్‌ఈ సెన్సెక్స్ 273 పాయింట్లు లాభపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 66 పాయింట్లు లాభపడింది. ట్రేడింగ్ చివర్లో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు పాల్పడటం, ప్రస్తుతానికి వడ్డీ రేట్లు పెంపు లేకున్నా సెప్టెంబర్‌లో వడ్డీ రేట్ల పెంపు ఉంటుందని అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ప్రకటించడం మార్కెట్‌కు కలిసొచ్చింది. బీఎస్ఈ సెన్సెక్స్ గురువారం ఉదయం లాభాల్లోనే ప్రారంభమైంది. రోజులో ఒక దశలో 78,007.09 పాయింట్ల గరిష్ట స్థాయికి చేరగా, 77,440.91 పాయింట్ల కనిష్ట స్థాయిని చూసింది. చివరకు 273.55 పాయింట్లు (0.35 శాతం) లాభంతో 77,928.15 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ 50 షేర్ నిఫ్టీ కూడా 66.95 పాయింట్ల లాభంతో 24,317.15 వద్ద ముగిసింది. అయితే, బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 67.50 పాయింట్లు నష్టపోయింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ కూడా 57.82 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ ఐటీ, నిఫ్టీ మెటల్ షేర్లు లాభాలు చవిచూశాయి. అందులో నిఫ్టీ ఆటో షేర్లు 1.63 శాతం పెరిగాయి. బీఎస్ఈ 30 ఇండెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్, టెక్ మహీంద్రా, మారుతి, రిలయన్స్ భారీగా లాభపడ్డాయి. అందులో ఎం అండ్ ఎం 2.01 శాతం లాభాలు పొందింది. అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఇండిగో, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి.



వీటిలో అదానీ పోర్ట్స్ షేర్లు 3.46 శాతం నష్టపోయాయి. అంతర్జాతీయంగా ఒడుదొడుకులు ఎదురవుతున్నప్పటికీ భారతీయ మార్కెట్లు నిలకడగా రాణిస్తున్నాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ ధర పెరిగింది. బ్యారెల్‌కు 90 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.67 వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,068.45 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# కొత్తవారికి అప్పు పుట్టట్లేదు..
## పాత ఖాతాదారులకే రుణాలిచ్చేందుకు బ్యాంకులు ఆసక్తి


**ముంబై :** కొత్తగా రుణాలు తీసుకోవాలనుకొనేవారిపట్ల గతంతో పోల్చితే బ్యాంకులు ఇప్పుడు అంతగా ఆసక్తి చూపట్లేదని, పాత కస్టమర్ల వైపే మొగ్గు చూపుతున్నాయని ప్రముఖ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ ట్రాన్స్‌యూనియన్ (టీయూ) సిబిల్ చెప్తున్నది. సిబిల్ తాజా డాటా ప్రకారం గత ఆర్థిక సంవత్సరం (2025-26) కొత్త రుణగ్రహీతలు అన్ని రుణాల్లో కలిపి 13 శాతంగానే ఉన్నారు. అయితే పదేండ్ల క్రితం (2016-17) ఇది 32 శాతంగా ఉన్నట్టు గురువారం సిబిల్ వెల్లడించింది. చిరు వ్యాపారులకు రుణాల విషయంలోనూ కొత్త రుణగ్రహీతల వాటా 60 శాతం నుంచి 39 శాతానికి పడిపోయినట్టు చెప్పింది. నిజానికి దేశంలో రుణ అర్హత కలిగినవారు 2017 మార్చిలో 79 కోట్లుగా ఉంటే.. 2026 మార్చిలో 89 కోట్లకు పెరిగారని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఆ స్థాయిలో నూతన రుణగ్రహీతలు పెరుగలేదని చెప్పడం గమనార్హం.

**ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో..**

ప్రైవేట్ రంగ బ్యాంకులు కొత్తగా అప్పులు తీసుకోవాలనుకొనేవారికి పెద్దగా అవకాశం ఇవ్వడం లేదని ఈ సందర్భంగా టీయూ సిబిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఎండీ భవేశ్ జైన్ అన్నారు. ఎక్కువమంది ప్రభుత్వ రంగ బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల్లోనే రుణాలు పొందుతున్నారని చెప్పారు. అయితే ఎగవేత భయాలు లేదా క్రెడిట్ పాలసీలు కొత్తవారి రుణాల మంజూరులో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్న జైన్.. పాత రుణగ్రహీతలతో పోల్చితే కొత్తవారి నుంచి రుణాల వసూళ్లు ఇబ్బందికరంగా మారడమూ ఈ పరిస్థితికి కారణమేనన్నారు.

**ఫోన్ల కోసం రుణాలు**

కరోనాకు ముందు ద్విచక్ర వాహనాల కొనుగోలు కోసం ఎక్కువమంది రుణాలపై ఆధారపడేవారని, ఇప్పుడు ఆ




స్థానంలో మొబైల్ ఫోన్ వచ్చిందని జైన్ తెలిపారు. అలాగే మొబైల్ ఫోన్ల కొనుగోలు కోసం తీసుకుంటున్న సగటు రుణం విలువ రూ.35,000పైనేనని, ఎక్కువగా ఎన్‌బీఎఫ్‌సీల్లో పొందుతున్నారని చెప్పారు.

# నిస్వార్థ సేవకుడు.. ఆట ముగించాడు!..
# అంతర్జాతీయ క్రికెట్‌కు రహానే వీడ్కోలు

ఆస్ట్రేలియాతో ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (2020-21)ని గెలిచి స్వదేశానికి చేరుకున్నాక ముంబైలో కొంతమంది అభిమానులు రహానే ఇంటివద్ద కంగారూ బొమ్మతో ఉన్న ఒక ప్రత్యేకమైన కేక్‌ను తయారుచేయించి దానిని కట్ చేయాలని కోరారు. అప్పుడతడు ఆ బొమ్మను తొలగిస్తేనే కట్ చేస్తానని చెప్పడంతో అక్కడున్నవారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. తాము గెలిచింది ఆటలో కానీ ఆ దేశానికి గర్వకారణమైన జాతీయ జంతువును అగౌరవపరచడం తమ అభిమతం కాదని అతడు చెప్పకనే చెప్పాడు. రహానే వ్యక్తిత్వం గురించి చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణలు అవసరం లేదు. భావోద్వేగాలకు నిలయమైన క్రికెట్‌లో ఎక్కడా తన ప్రశాంతతను కోల్పోకుండా తన తోటి ఆటగాళ్లకే గాక ప్రత్యర్థులనూ నొప్పించకుండా ఆటలో వారితోనే శభాష్ అనిపించుకున్న అతికొద్దిమంది గొప్ప క్రికెటర్లలో రహానే ఒకడు.

ఈ ముంబై క్రికెటర్ గురువారం తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ వీడియో రిలీజ్ చేస్తూ... 'నా కెరీర్‌లో స్వార్థం చూసుకోకుండా ఎల్లప్పుడూ నా దేశం, జట్టు ప్రయోజనాలకే మొదటి ప్రాధాన్యం ఇచ్చాను. పూర్తి నిజాయితీతో ఈ ఆట ఆడాను. అజింక్యా అంటే ఓటమి లేనివాడని అర్థం. కానీ క్రికెట్ నాకు ఎన్నోసార్లు ఓటములను చూపించింది. క్రీడాకారులుగా మేము సాధించే విజయాల కంటే పొందే వైఫల్యాలే ఎక్కువ. నా జట్టు మ్యాచ్‌లు ఓడింది, నేనూ తప్పులు చేశాను. కానీ అభిమానుల హృదయాల్లో నేను ఎప్పుడూ ఓడిపోలేదు' అని కన్నీటితో చెప్పాడు. 2011 నుంచి 2023 దాకా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన రహానే.. 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20లు ఆడాడు.

**ఆ సిరీస్ ప్రత్యేకం**

అది 2020-21 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ. ఆడేది ఆస్ట్రేలియా సొంతగడ్డపై.. తొలి టెస్టు జరిగిన అడిలైడ్‌లో కంగారూ పేసర్ల ధాటికి 36 పరుగులకే ఆలౌటైన భారత్‌కు అవమానకర ఓటమి.. దీనికి తోడు వ్యక్తిగత కారణాలతో రెగ్యులర్ కెప్టెన్ విరాట్ కోహ్లీతో పాటు గాయం కారణంగా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా సిరీస్‌కు దూరమయ్యారు. ఇలాంటి స్థితిలో సారథ్య పగ్గాలు అందుకున్న వారెవరైనా విజయం సంగతి దేవుడెరుగు.. సిరీస్ ముగిస్తే అదే పదివేలు అనుకుంటారు. అదీగాక ఆస్ట్రేలియా గడ్డపై తొలి టెస్టులో ఓడి మళ్లీ సిరీస్‌లో పుంజుకున్న దాఖలాలే లేవు. కానీ నాయకత్వ పగ్గాలు అందుకున్న రహానే మాత్రం పాత పుస్తకాల దుమ్ముదులుపుతూ నవచరిత్రను లిఖించాడు.




అంతగా అనుభవం లేని జట్టును అతడు ముందుండి నడిపించిన తీరు గురించి ఎంత చెప్పినా తక్కువే. అడిలైడ్ అపజయం తర్వాత రెండో టెస్టు జరిగిన మెల్‌బోర్న్‌లో సారథిగా సెంచరీ (122) చేసి తన జట్టుకు స్ఫూర్తినిస్తూ టీమిండియా విజయానికి బాటలు వేశాడు. మూడో టెస్టు డ్రా. గబ్బాలో నాలుగో టెస్ట్. హేజిల్‌వుడ్, కమిన్స్, స్టార్క్ త్రయం.. భారత బ్యాటర్ల తలలను లక్ష్యంగా చేసుకుని సంధిస్తున్న బౌన్సర్లను పుజారాతో తట్టుకుని జట్టుకు ధైర్యం నూరిపోయడంలో రహానేది కీలకపాత్ర.

అప్పటికీ అంతర్జాతీయ అనుభవం లేని సిరాజ్, శార్దూల్, నటరాజన్, వాషింగ్టన్, పంత్, గిల్ వంటి యువకులతో ఆసీస్‌కు ముచ్చెమటలు పట్టించి సిరీస్‌ను చేజిక్కించుకోవడంలో కీలకంగా వ్యవహరించాడు. యువ జట్టుతో ఇంతటి గొప్ప విజయాన్ని సాధించినా గబ్బాలో నిర్వహించిన సెలబ్రేషన్స్‌లో పంత్‌కు జాతీయ జెండాను అప్పగించి తాను రెండో వరుసలోకి వెళ్లిపోయి నిలుచోవడం రహానే నాయకత్వ లక్షణానికి మరో ఉదాహరణ. టెస్టుల్లో అతడు 6 మ్యాచ్‌లకు సారథిగా ఉంటే ఓటమన్నదే లేకుండా నాలుగింట్లో గెలిచి రెండింటిని డ్రా చేసుకున్నాడు.

**విదేశాల్లో ఫుల్ సక్సెస్**

రహానే స్వదేశంలోకంటే విదేశాల్లోనే ఎక్కువ విజయవంతమయ్యాడు. రహానే తన టెస్టు కెరీర్‌లో 5,077 రన్స్ చేయగా అందులో విదేశీ పిచ్‌లపై 51 టెస్టులు ఆడి 39.43 సగటుతో 3,234 రన్స్ సాధించడం గమనార్హం. తన కెరీర్‌లో 12 శతకాలు సాధిస్తే అందులో 8 విదేశాల్లో చేసినవే. రహానే.. చివరిసారి 2023లో వెస్టిండీస్‌తో సిరీస్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

**రోకో నీడలో గుర్తింపు రాక..**

గవాస్కర్, వెంగ్‌సర్కార్, సచిన్ వంటి దిగ్గజ క్రికెటర్లు వచ్చిన ముంబై నుంచే తన ప్రస్థానాన్ని ప్రారంభించిన రహానేకు రావాల్సినంత గుర్తింపు రాలేదని కాదనలేని సత్యం. రహానే ఆడిన కాలంలోనే భారత స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ బ్యాటింగ్ విన్యాసాలతో సచిన్ తర్వాత భారత బ్యాటింగ్ లైనప్‌కు కర్త, కర్మ, క్రియ అయ్యారు. మీడియా సైతం వీరి చుట్టే తిరిగింది. టెస్టుల్లో వీరికి తోడు పుజారా.. ద్రవిడ్‌ను మరిపిస్తూ 'నయా వాల్'గా గుర్తింపు పొందాడు.

కానీ రహానే మాత్రం ఎన్నడూ గుర్తింపు కోసం పాకులాడలేదు. స్టార్‌గా ఎదిగినా దేశవాళీల్లో తనను తాను సానబెట్టుకుంటూ యువ ఆటగాళ్లకు ఆదర్శంగా నిలిచాడు. తన పని అయిపోయిందన్నప్పుడల్లా తానెంటో నిరూపించుకున్నాడు. తన ఆటపై ఎన్ని విమర్శలు వచ్చినా సైలెంట్‌గా తన పని తాను చేసుకుంటూ నిస్వార్థ సేవకుడిగా జట్టుకు సేవలందించిన రహానే.. తన కెరీర్‌నూ హంగూ ఆర్భాటాలు లేకుండా అంతే నిశ్శబ్దంగా ముగించడం కొసమెరుపు!

# స్పోర్ట్స్

## పారా హుషారు..
## పారా స్ప్రింటర్ దిలీప్ పసిడి పరుగు..
## బాసిల్‌కు రజతం




**గ్లాస్గో:** వైకల్యం శరీరానికే తప్ప సాధించాలన్న తపనకు కాదని నిరూపిస్తూ కామన్వెల్త్ గేమ్స్‌లో భారత పారా అథ్లెట్లు అసాధారణ ప్రదర్శన చేస్తున్నారు. సాధారణ క్రీడాకారులకు ఏమాత్రం తీసిపోని విధంగా పతకాల మోత మోగిస్తున్నారు. స్ప్రింటర్లు దిలీప్ మహదు గావిత్, మొహమ్మద్ బాసిల్ పురుషుల 100 మీటర్ల టీ47 విభాగంలో స్వర్ణం, రజతంతో సత్తా చాటారు. బుధవారం అర్ధరాత్రి వర్షంతో తడిసిన ట్రాక్‌పై, ప్రతికూల పరిస్థితుల్లో జరిగిన ఫైనల్లో దిలీప్ గావిత్ తన పర్సనల్ బెస్ట్ టైమింగ్ 10.71 సెకండ్లతో గేమ్స్ రికార్డు సృష్టిస్తూ అగ్రస్థానం అందుకోగా.. బాసిల్ సీజన్ బెస్ట్ 10.83 సెకండ్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ అథ్లెట్ కెవిన్ శాంటోస్ 10.85 సెకండ్లతో కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు.

**ఫైనల్లో నీరజ్**

భారత ఒలింపిక్ హీరో, స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా మెన్స్ జావెలిన్ త్రోలో ఫైనల్ చేరుకున్నాడు. రోహిత్ యాదవ్, యశ్వీర్ కూడా పతక పోరుకు అర్హత సాధించారు. గురువారం బలమైన గాలులు, ప్రతికూల వాతావరణం మధ్య సాగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో నీరజ్ తన రెండో ప్రయత్నంలో జావెలిన్‌ను అత్యధికంగా 79.61 మీటర్ల దూరం విసిరాడు. ఫైనల్‌కు క్వాలిఫై అయిన 12 మందిలో ఐదో స్థానంలో నిలిచాడు. 18 డిగ్రీల చలి, బలమైన గాలులతో ఇబ్బందిపడటంతో ఆటోమేటిక్ ఫైనల్ క్వాలిఫయింగ్ మార్కు (84 మీటర్లు)ను ఏ ఒక్క అథ్లెట్ సాధించలేకపోయాడు. రోహిత్ (78.37మీ), యశ్వీర్ (78.36 మీ) వరుసగా 9, 10వ స్థానాలతో ఫైనల్లో అడుగు పెట్టారు. శుక్రవారం ఫైనల్ జరగనుంది.

**మన్‌ప్రీత్ చేజారిన పతకం**

మహిళల షాట్ పుట్‌లో భారత అథ్లెట్ మన్‌ప్రీత్ సింగ్ కొద్దిలో కాంస్య పతకం చేజార్చుకుంది. ఫైనల్లో ఆమె 17.49 మీటర్లతో నాలుగో స్థానంలో నిలిచింది. వెయిట్ లిఫ్టింగ్‌లో మార్టినా దేవి, స్టీపుల్‌ఛేజ్‌లో పారుల్ చౌదరికి నిరాశే ఎదురైంది. 86ం కేజీ విభాగం ఫైనల్లో మార్టినా 245 కిలోల (స్నాచ్ 105, జర్క్ 140) బరువెత్తి ఐదో స్థానంతో సరి పెట్టగా.. 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్‌లో పారుల్ 9నిమిషాల 26.75 సెకండ్లతో ఐదో స్థానంలో నిలిచి నిరాశపరిచింది. ఇక, పురుషుల షాట్‌పుట్‌లో భారీ అంచనాలున్న తజిందర్‌పాల్ సింగ్ 20.27 మీటర్లతో ఐదో స్థానంలో నిలిచి నిరాశపరచగా.. సమర్‌దీప్ సింగ్ 20.03 మీటర్లతో ఏడో ప్లేస్‌తో సరిపెట్టాడు.

# అఖిల్ కెరీర్‌లో ఫస్ట్ బ్లాక్‌బస్టర్.. రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన 'లెనిన్'!

టాలీవుడ్ యువ సామ్రాట్ అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఓ సరికొత్త చరిత్రాత్మక అధ్యాయం మొదలైంది. ఆయన నటించిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ లెనిన్ చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తూ, ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని విజయవంతంగా అధిగమించింది. దీంతో అఖిల్ కెరీర్‌లో తొలి బ్లాక్ బస్టర్‌ను నమోదు చేయడంతో పాటు తొలి రూ.100 కోట్ల సినిమాగా రికార్డులకెక్కింది. జూలై 10న భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా, తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించింది. దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ముఖ్యంగా సినిమాలో అఖిల్ కొత్త మేకోవర్, పవర్ ప్యాక్డ్ మాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు, హై-ఓల్టేజ్ ఎమోషనల్ సన్నివేశాలు థియేటర్లలో ప్రేక్షకులను కట్టిపడేశాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించాయి. నిర్మాత నాగవంశీ, నాగార్జున అనుసరించిన పబ్లిసిటీ వ్యూహాలు సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఇక తమ అభిమాన హీరో అఖిల్ ఖాతాలో తొలి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ పడటంతో అక్కినేని అభిమానులు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా విజయాన్ని పురస్కరించుకుని చిత్ర యూనిట్ కూడా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రేక్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# ఆ ముగ్గురు స్టార్‌లతో మాత్రం నటించలేకపోయాను..

**మనసులోని మాట బయటపెట్టిన శ్రీకాంత్!**

ఒకప్పుడు ఫ్యామిలీ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ వరుస విజయాలు అందుకున్న టాలీవుడ్ ప్రముఖ నటుడు శ్రీకాంత్, ప్రస్తుతం హీరోగా నటిస్తూనే మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా, విలన్‌గా సత్తా చాటుతున్నారు. ఇటీవలే 'మిస్టర్ మిడిల్ క్లాస్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఆయన ఆబ్జెక్షన్ మై లార్డ్ అంటూ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అయితే ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీకాంత్ తన సుదీర్ఘ సినీ ప్రయాణం, నాటి అనుభవాలు, అప్పట్లో ఎదుర్కొన్న పోటీపై మనసు విప్పి మాట్లాడారు. కెరీర్ తొలినాళ్లలో విలన్‌గా ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత లవర్ బాయ్‌గా, ఫ్యామిలీ హీరోగా ఎదిగిన శ్రీకాంత్.. ఇప్పుడు తన కుమారుడు రోషన్ హీరోగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడంతో తాను పూర్తిగా విలన్, క్యారెక్టర్ రోల్స్ వైపు మళ్లినట్లు తెలిపారు. మనం అద్దంలో చూసుకున్న తర్వాత మన పరిమితులు ఏంటో మనకు తెలిస్తే లైఫ్‌ను ఎంతో హ్యాపీగా ఎంజాయ్ చేయొచ్చు. హీరోగా రేసులో ఉండటం కంటే విభిన్నమైన పాత్రలు, యాంటీ హీరో రోల్స్ చేయడం చాలా సరదాగా ఉంటుంది, ఎలాంటి టెన్షన్ ఉండదు అని ఆయన స్పష్టం చేశారు. ఇక ఇండస్ట్రీలో పోటీ గురించి మాట్లాడుతూ.. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి అగ్ర హీరోలతో తమను తాము ఎప్పుడూ పోల్చుకోలేదని, తమకంటూ ఒక ప్రత్యేకమైన కుటుంబ కథా చిత్రాల జోనర్ ఉండేదని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తనతో పాటు జగపతి బాబు కూడా ఫ్యామిలీ సబ్జెక్టులతో బిజీగా ఉండేవారని, దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి ఎక్కువగా తమతోనే సినిమాలు చేసేవారని చెప్పారు. డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల కొన్ని మంచి సినిమాలు మిస్సయ్యామని, అలా ఒకసారి తాను వదిలేసిన సినిమా పెద్ద హిట్ అయిందని పాత జ్ఞాపకాలను నెరుకువచ్చారు. అలాగే తన కెరీర్‌లో మహేష్ బాబు, ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్ మినహా దాదాపు టాలీవుడ్ స్టార్ హీరోలందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకున్నానని శ్రీకాంత్ తెలిపారు. అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి యంగ్ జనరేషన్ హీరోలతోనూ కలిసి పనిచేశానని, భవిష్యత్తులో మిగిలిన యువ హీరోలతోనూ నటించాలని ఉందని తన మనసులోని కోరికను బయటపెట్టారు. ఇక హెయిర్ స్టైల్స్, గెటప్‌ల గురించి చెప్తూ.. గతంలో ఫ్యామిలీ మూవీస్‌లో గెటప్స్ మార్చే ట్రెండ్ లేదని, కానీ ఇప్పుడు కాలం మారుతున్న నేపథ్యంలో 'అఖండ' వంటి చిత్రాల్లో వైవిధ్యమైన గెటప్‌లను ట్రై చేశానని చెప్పారు. కన్నడ పవర్‌స్టార్ దివంగత పునీత్ రాజ్‌కుమార్ చిత్రంలో తాను చేసిన ఫ్యామిలీ విలన్ పాత్ర తనకు మంచి సంతృప్తినిచ్చిందని శ్రీకాంత్ వెల్లడించారు.



# సైబర్ బాధితుల్లో బాలీవుడ్ నటి.. ఎంత దోచుకున్నారో తెలుసా..?

సైబర్ మోసాల నుంచి అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు క్యాంపెయిన్‌ను చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే పోలీసులు, అధికార యంత్రాంగం ఎంత అవగాహన కల్పించినా సైబర్ మోసాలకు ఫుల్ స్టాప్ పడటం లేదు. సామాన్యులు, అధికారులు, సెలబ్రిటీలు సైబర్ బాధితుల జాబితాలో చేరిపోతూనే ఉన్నారు. తాజాగా బాలీవుడ్ నటి కీర్తి కుల్హరి సైబర్ మోసానికి గురైంది. గుర్తు తెలియని వ్యక్తులు నటి కీర్తి కుల్హరి మొబైల్‌ఫోన్, క్రెడిట్ కార్డ్‌ను హ్యాక్ చేసి రూ.2.4 లక్షలు దోచుకున్నారు. తన ఖాతా నుంచి డబ్బులు విత్ డ్రా కావడంతో అప్రమత్తమైన కీర్తి ముంబై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ స్కాం వెనుకున్న వ్యక్తులెవరో గుర్తించి డబ్బును రికవరీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. సైబర్ క్రిమినల్స్ ఇండియాలో ఎలా రెచ్చిపోతున్నారో..? తాజా ఘటన మరోసారి చెప్పకనే చెబుతోంది.





# అల్లు అర్జున్ ఫ్యాన్స్ మీట్‌తో కొత్త ట్రెండ్.. ఇప్పుడు మిగతా స్టార్ హీరోలపై అభిమానుల ఒత్తిడి!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇటీవల నిర్వహించిన ప్రత్యేక ఫ్యాన్స్ మీట్ సోషల్ మీడియాలో భారీ చర్చకు దారితీసింది. అభిమానులతో ఒకే వేదికపై కలవడం, వారితో ఆత్మీయంగా ముచ్చటించడం, కలిసి భోజనం చేయడం, ఫోటోలు దిగడం వంటి కార్యక్రమాలతో బన్నీ తన అభిమానులకు మరపురాని అనుభూతిని అందించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ కావడంతో ఇప్పుడు మిగతా స్టార్ హీరోల అభిమానులు కూడా తమ అభిమాన నటులు ఇలాంటి ఫ్యాన్స్ మీట్స్ నిర్వహించాలని కోరుతున్నారు. సాధారణంగా సినిమా ప్రమోషన్స్ లేదా ప్రీ-రిలీజ్ ఈవెంట్లలో అభిమానులను కలిసే స్టార్ హీరోలు, ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించి వారితో సమయం గడపడం అరుదుగా కనిపిస్తుంది. అయితే అల్లు అర్జున్ మాత్రం తన అభిమానుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడటం, వారి అభిప్రాయాలు తెలుసుకోవడం, కలిసి ఫోటోలు దిగడం ద్వారా అందరి ప్రశంసలు అందుకున్నారు. సెలబ్రిటీ హోదాలో ఉన్నప్పటికీ ఎంతో సింపుల్‌గా అభిమానులతో కలిసిపోవడం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారితీసింది. ఈ ఫ్యాన్స్ మీట్‌ను కేవలం తెలుగు రాష్ట్రాల అభిమానులకే పరిమితం చేయకుండా, తమిళనాడు, కేరళ, కర్ణాటకతో పాటు హిందీ బెల్ట్‌కు చెందిన అభిమానులను కూడా ఆహ్వానించడం విశేషంగా నిలిచింది. పాన్ ఇండియా స్థాయిలో అభిమానులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా అల్లు అర్జున్ తన అభిమానుల పట్ల ఉన్న అనుబంధాన్ని మరోసారి చాటుకున్నారు. అంతేకాకుండా, కొందరు అభిమానులకు హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సహాయక కార్యక్రమాలు అందించడం కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ కార్యక్రమం తర్వాత సోషల్ మీడియా వేదికగా పలువురు అభిమానులు తమ అభిమాన హీరోలను ట్యాగ్ చేస్తూ, "మా హీరో కూడా ఇలాంటి ఫ్యాన్స్ మీట్ నిర్వహించాలి", "మాతో కూడా ఒక రోజు గడపాలి" అంటూ పోస్టులు చేస్తున్నారు. పలువురు సినీ అభిమానులు కూడా స్టార్ హీరోలు తరచూ అభిమానులతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే వారి మధ్య అనుబంధం మరింత బలపడుతుందని అభిప్రాయపడుతున్నారు. అల్లు అర్జున్ చేపట్టిన ఈ కార్యక్రమం తర్వాత సినీ వర్గాల్లో కూడా ఆసక్తికరమైన చర్చ మొదలైంది. అభిమానులతో నేరుగా కలిసే అవకాశాలు పెరిగితే హీరోలకు మరింత సానుకూల ఇమేజ్ ఏర్పడుతుందని, సోషల్ మీడియాలోనూ మంచి స్పందన వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అభిమానుల అభిమానం కేవలం సినిమాలకే పరిమితం కాకుండా, వ్యక్తిగత అనుబంధంగా మారేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అంటున్నారు. అల్లు అర్జున్ నిర్వహించిన ఈ ఫ్యాన్స్ మీట్ ఇప్పుడు టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్‌కు నాంది పలికిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# నవ్వుతో కట్టిపడేస్తున్న ప్రగ్యా జైశ్వాల్ నయా కాస్ట్యూమ్స్ చూశారా..?

కంచె, అఖండ, అఖండ 2, డాకు మహారాజ్ సినిమాలతో తెలుగులోమంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది ప్రగ్యా జైశ్వాల్. ఈ జబల్ పూర్ బ్యూటీ నెట్టింట యాక్టివ్‌గా ఉంటూ ఫాలోవర్లలో జోష్ నింపుతుంటుంది. సోషల్ మీడియాలో తనకు సంబంధించిన అప్‌డేట్స్‌ను షేర్ చేసుకునే ప్రగ్యాజైశ్వాల్ తాజాగా పోస్ట్ చేసిన ఫొటోలు కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రగ్యాజైశ్వాల్ సెలబ్రిటీ, ఫ్యాషన్ స్టైలిష్ట్ నటాషా బోత్రా అండ్ టీం డిజైన్ చేసిన ట్రెండీ కాస్ట్యూమ్స్‌లో హొయలు పోయింది. బ్లూ అండ్ వైట్ చారలతో డిజైన్ చేసిన డ్రెస్‌లో చిరునవ్వులు చిందిస్తూ కెమెరాకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. 'చారలు తిరిగి వచ్చాయని విన్నా..' అంటూ ఈ స్టిల్స్‌కు క్యాప్షన్ ఇచ్చింది. చూసేందుకు రెండు కళ్లు చాలవన్నట్టుగా ఉన్న ప్రగ్యాజైశ్వాల్ స్టిల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ప్రస్తుతం బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటిస్తున్న టైసన్ నాయుడులో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది ప్రగ్యాజైశ్వాల్.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967